క్లుప్తంగా

క్రీడలతో మానసికోల్లాసం



నిజామాబాద్అర్బన్: మహిళలు, యువతకు క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్షచ ప్రధాన కార్యదర్శులు గోదావరి, సంధ్య పేర్కొన్నారు. నగరంలో కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో శుక్రవారం పీవోడబ్ల్యూ, పీడీఎస్‌యూ, పీవైఎల్ సంఘాల ఆధ్వర్యంలో యువతకు, మహిళలకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. నాయకులు మహిపాల్, నర్సక్క, గంగామణి, అర్షిత, నిఖిల, రచన, సాంబ పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్ల పరిశీలన



ఖలీల్‌వాడి: నగరంలోని నాగారంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను శుక్రవారం సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్, రాష్ట్ర నాయకులు భూమయ్య మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించి ఏళ్లు గడుస్తున్నా.. పంపిణీ చేయడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలన్నారు. సీపీఐ జిల్లా నాయకులు ఓమయ్య, రాజన్న, రాజేశ్వర్, రాజారెడ్డి, రఘురాం, రంజిత్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయండి



డిచ్‌పల్లి: ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల్ల ఇంద్రకరణ్‌రెడ్డిని టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కోరారు. హైదరాబాద్‌లో శుక్రవారం మంత్రిని, ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్ నియోజకవర్గంలోని ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు చేయాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. అలాగే బాజిరెడ్డి గోవర్ధన్, మంత్రికిసంక్రాంతిశుభాకాంక్షలు తెలిపారు.

బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు



సిరికొండ: మండలంలోని సర్పంచ్ తండా, గోప్యతండా, గడ్డమీది తండా గ్రామ పంచాయతీల్లో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రియదర్శిని, సర్పంచ్‌లు సర్య, రాంచందర్, సుమలత, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సిర్నాపల్లి రైతుకు అవార్డు



ఇందల్వాయి: సేంద్రీయ వ్యవసాయ విధానంతో పురాతన, అధునాతన వరి వంగడాలను సాగు చేస్తున్న సిర్నాపల్లి గ్రామానికి చెందిన రైతు పద్మాల రాజశేఖర్‌కు హైదరాబాద్ రవిశ్రీ యూనివర్సిటీ వారు ఉత్తమ రైతు అవార్డు అందజేశారు. కాచిగూడలో బుధవారం జరిగిన కార్యక్రమంలో మనఊరు–మన భాధ్యత వ్యవస్థాపకురాలు సూర్యకళ చేతుల మీదుగా రాజశేఖర్‌కు అవార్డు ప్రదానం చేశారు.

పేకాట స్థావరంలో పోలీసులు ఉన్నారని వదిలేశారు?

ఖలీల్‌వాడి: నగరంలోని ఓ హోటల్‌లో వారం రోజుల క్రితం పేకాట స్థావరంపై పోలీసులు దాడిచేయగా.. పేకాడుతున్న వారిలో పోలీసులు ఉండటంతో వదిలివేసినట్లు ఆలస్యంగా తెలిసింది. ఓ హోటల్‌లో పేకాడుతున్నారన్న సమాచారం మేరకు ఎస్సైతోపాటు ఇద్దరు కానిస్టేబుళ్లు దాడి చేయగా.. పేకాటరాయుళ్లను పోలీసులు వదిలివేశారని తెలుస్తోంది.

ఇళ్ల బిల్లుల అందజేత

రుద్రూర్: చందూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు మంజూరైన బిల్లులను శుక్రవారం సర్పంచ్ కర్లం సాయరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, స్థానిక నాయకులు ఉన్నారు.

మార్కెట్‌లో సంక్రాంతి సందడి

నిజామాబాద్ నగరంలోని మార్కెట్‌లో సంక్రాంతి సందడి మొదలైంది. పండుగ సందర్భంగా నగరంలో పలు చోట్ల గాలిపటాల దుకాణాలను వ్యాపారులు ఏర్పాటు చేశారు. దీంతో నగర ప్రజలు వివిధ రకాల గాలిపటాలు, మాంజా కొనుగోలు చేస్తున్నారు. –సాక్షి ఫొటోగ్రాఫర్, నిజామాబాద్



నగరంలో ఏర్పాటు చేసిన గాలిపటాల దుకాణం (ఇన్‌సెట్‌లో) పతంగులను కొనుగోలు చేస్తున్న యువకులు





ఆకట్టుకుంటున్న వివిధ రకాల గాలిపటాలు





నగరంలో ఓ దుకాణం వద్ద ఏర్పాటు చేసిన వివిధ రకాల మాంజాలు.. చెరకలు

కనీస వేతనాలు అమలు చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: కేజీబీవీ నాన్ టీచింగ్ – వర్కర్స్‌కు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, కనీస వేతనాలను తక్షణమే అమలు చేయాలని ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ – వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం వారు నగరంలోని కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ... ప్రభుత్వం తక్షణమే జీవో నెంబర్ 60ను అమలు చేయాలన్నారు. కేజీబీవీలో పని చేసిన సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగాల్లో సర్వీస్ వెయిటేజీ ఇవ్వాలన్నారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈశ్వరి, నాయకులు హేమలత, మురళి, బబిత, హారిక, సుమలత, కల్యాణి, అనూష, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో సెమీస్‌కు జిల్లా జట్టు



నిజామాబాద్‌నాగారం: ఖమ్మం జిల్లాలోని బోనకల్లులో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల బాల్‌బ్యాడ్మింటన్ టోర్నీలో జిల్లా జట్లు సెమీస్‌కు చేరాయి. శుక్రవారం బాలుర జట్టు నల్గొండ, ఆదిలాబాద్, రంగారెడ్డి జట్టుపై గెలిచి సెమీఫైనల్‌కు చేరింది. అలాగే బాలికల జట్టు నల్గొండ, ఆదిలాబాద్‌పై గెలిచి సెమీస్‌కు వెళ్లింది. జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మానస గణేష్, కార్యదర్శి శ్యామ్, ప్రతినిధులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

కంటివెలుగుపై అవగాహన సదస్సు



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారం రాథోడ్

సిరికొండ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం కంటివెలుగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారంరాథోడ్ మాట్లాడుతూ.. కంటివెలుగు శిబిరాల గురించి ప్రజలకు సమాచారం అందించాలని సిబ్బందికి తెలిపారు. ఈ నెల 18న న్యావనంది గ్రామంలో కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ అరవింద్, సీహెచ్‌వో అనంత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో ముగ్గుల పోటీలు



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని కోటగల్లీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)– అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. సంఘం జిల్లా కన్వీనర్ దీపికా, ఐద్వా జిల్లా అధ్యక్షులు సుజాత, కార్యదర్శి సబ్బని లత తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగుతో ప్రకృతి సంరక్షణ



ఊట్‌పల్లిలో డ్రోన్‌లతో పురుగుమందుల స్ప్రేపై అవగాహన కల్పిస్తున్న శాస్త్రవేత్తలు

బోధన్‌రూరల్(బోధన్): సేంద్రియ వ్యవసాయ సాగుతో ప్రకృతిని సంరక్షించడంతో పాటు అనేక లాభాలు పొందవచ్చని కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ సురేష్ అన్నారు. మండలంలోని ఊట్‌పల్లి గ్రామంలో శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం రుద్రూర్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువుల తయారి, సేంద్రియ వ్యవసాయ విధానాలు, డ్రోన్‌ల ద్వార పురుగు మందులను స్ప్రే వంటి అంశాలపై రైతులు, మహిళలకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త సురేష్, డీఆర్‌డీవో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ రాచయ్య మాట్లాడుతూ.. వానపాముల ఎరువు తయారీ, వాటి ఉపయోగాలు, పెరటి తోటల పెంపకం వంటి అంశాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణగుప్తా, ఏపీఎం గంగారాం, కార్యదర్శి సుభాష్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

పసుపు రైతులపై నిర్లక్ష్యం తగదు

కమ్మర్‌పల్లి: పసుపు రైతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సరికాదని మండల రైతు ఐక్య వేదిక ప్రతినిధులు ధ్వజమెత్తారు. మండలంలోని హాసాకొత్తూర్‌లో శుక్రవారం రైతు ఐక్య వేదిక ప్రతినిధులు పడిగెల ప్రవీణ్‌రెడ్డి, కొమ్ముల సంతోష్‌రెడ్డి, గోపిడి లింగారెడ్డి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రస్తుతం పసుపు పంట తవ్వకం, ఉడకబెట్టడం తదితర పనులు ప్రారంభమయ్యాయని, కానీ మార్కెట్‌లో మాత్రం గిట్టుబాటు ధర లేక సాగు ఖర్చులు కూడా రాని పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాకు చెందిన మంత్రి ప్రశాంత్‌రెడ్డి పసుపు రైతుల గోస చూసి సీఎం కేసీఆర్‌తో మాట్లాడి లేఖ రాయించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ అర్వింద్ పసుపు బోర్డు తీసుకువస్తానని హామీనిచ్చి ఇంతవరకు తీసుకురాలేకపోయారన్నారు. నాయకులు అశోక్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



జక్రాన్‌పల్లి: మండలంలోని బ్రాహ్మణపల్లి పద్మశాలి భవన్‌లో శుక్రవారం సంఘ క్యాలెండర్లను పద్మశాలి సంఘం రాష్ట్ర కన్వీనర్ బూర మల్లేషం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలన్నారు. సంఘం జిల్లాఅధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యాదగిరి, పుల్గం హన్మండ్లు, మండలాధ్యక్షుడు శ్రీపతిశేఖర్ పాల్గొన్నారు.

మున్నూరుకాపు పటేల్ సంఘం ఆధ్వర్యంలో..



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) గ్రామంలో శుక్రవారం గుత్ప మున్నూరుకాపు పటేల్ సంఘం ముద్రించిన క్యాలెండర్‌ను సంఘ సభ్యులు ఆవిష్కరించారు. అధ్యక్షుడు గుత్ప రఘు పటేల్, కార్యదర్శి లింబాద్రి సుభాష్, ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..



నిజామాబాద్అర్బన్: నగరంలోని డీఈవో కార్యాలయంలో శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను డీఈవో దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు స్వామి నాయక్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా కోశాధికారి ప్రకాష్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పంటసాగు వివరాల నమోదు



ధర్పల్లి: మండలంలోని డీబీతండా, దుబ్బాక గ్రామంలో ఏవో ప్రవీణ్ కుమార్ శుక్రవారం సర్వే నంబర్ ప్రకారం రైతుకు సంబంధించిన పొలం వద్దకు వెళ్లి పంటల వివరాలను సేకరించి సీబీఈ యాప్ ద్వారా ఆన్‌లైన్ లో నమోదు చేశారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం వలన వరి, మొక్కజొన్న, జొన్న పంటలు తెగుళ్ల సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏవో రైతులకు సూచించారు.

యూటీఎఫ్ మహాసభలకు తరలిన నాయకులు

నిజామాబాద్అర్బన్: రంగారెడ్డి జిల్లా మన్నేగూడలో టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభలకు జిల్లా నుంచి సంఘ నాయకులు శుక్రవారం తరలివెళ్లారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సత్యానంద్, రమేష్, నాయకులు గంగాధర్, మల్లేష్, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కోసం 4కిలోమీటర్ల ప్రయాణం



రేషన్ కోసం నల్లవెల్లి గ్రామానికి కాలినడకన వెళ్తున్న కేకే తండా మహిళలు

ఇందల్వాయి: మండలంలోని కేకే తండా గ్రామస్తులు రేషన్ బియ్యం కోసం ప్రతిసారీ నాలుగు కిలో మీటర్ల దూరంలో ఉన్న నల్లవెల్లి గ్రామానికి వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు. నల్లవెల్లి గ్రామ పరిధిలో ఉన్న కేకే తండా నాలుగేళ్ల క్రితం నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. పంచాయతీగా మారిన తండాకు ఇప్పటి వరకు రేషన్ దుకాణం కేటాయించలేదు. దీంతో తండావాసులు బియ్యం తెచ్చుకోవడం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు ఆటో కిరాయిలు భరించలేక కాలినడకన నల్లవెల్లికి వెళ్తూ బియ్యం తీసుకుంటున్నారు. అధికారులు స్పందించి రేషన్ దుకాణాలు లేని తండాల్లో కొత్తవి ఏర్పాటు చేయాలని తండావాసులు కోరుతున్నారు.

సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలి

నిజామాబాద్అర్బన్: సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని జెడ్పీ చైర్మన్ దాదాన్నగారి విఠల్‌రావ్ అన్నారు. నగరంలోని న్యూఅంబేడ్కర్ భవన్‌లో శుక్రవారం బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతి పురస్కరించుకొని పలువురు ఉపాధ్యాయినులకు అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ పాల్గొని, మాట్లాడారు. ప్రతి ఉపాధ్యాయినీ బాలికలకు విద్యానందించడం కోసం కృషి చేయాలన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తక్షణమే బీసీ క్రిమిలేయర్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు సుంకర శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షుడు మాడవేటి వినోద్ కుమార్, మహిళ ఆర్థిక సహకార కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ ఆకుల లలిత, డీఈవో దుర్గప్రసాద్ పాల్గొన్నారు.



సన్మానం పొందిన ఉపాధ్యాయినులతో ప్రజాప్రతినిధులు, అధికారులు

పార్టీ గెలుపునకు బూత్‌కమిటీలే కీలకం



రాంపూర్‌లో బూత్ కమిటీ సభ్యులతో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతశ్రీనివాస్‌రెడ్డి

డిచ్‌పల్లి: క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి, గెలుపునకు బూత్ కమిటీలే కీలకమని మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు చింతశ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ బూత్ కమిటీలను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్టీసీచైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీగౌడ్ ఆదేశాల మేరకు బూత్‌కమిటీలను నియమించినట్లు తెలిపారు. సొసైటీ చైర్మన్ తారాచంద్, సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ సుజాత రవి, సీనియర్ నాయకులు జీనియస్ నారాయణరెడ్డి, కృష్ణ, సీరడి పద్మారావు, సాయిలు, నడిపన్న, ఒడ్డెం నర్సయ్య, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ మండలంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కులాస్‌పూర్, కులాస్‌పూర్ తండా, చిన్నాపూర్, సింగంపల్లి గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ బూత్ స్థాయి కమిటీలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నుడా డైరెక్టర్ కంటెగారి శ్రీనివాస్‌రావు, పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు మొచ్చ శ్రీనివాస్, భూమయ్య, సొసైటీ చైర్మన్ ఉమాపతిరావు, నాయకులు పాల్గొన్నారు.

ఖిల్లా రామాలయ బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లి: ఖిల్లా డిచ్‌పల్లి సీతారామచంద్రస్వామి ఆలయ సప్తాహిక ధ్వజారోహణ తిరుకల్యా బ్రహోత్సవాలకు హాజరు కావాలని టీఎస్ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను ఆలయ కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు ఆహ్వానించారు. ఈ సందర్భంగా నగరంలోని ఎమ్మెల్యే నివాసంలో ఆయన ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఫిబ్రవరి 1 నుంచి 7వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయకమిటీ చైర్మన్ పొద్దుటూరి మహేందర్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడజైపాల్, వీడీసీ సభ్యులు, డీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, ఉప సర్పంచ్ రవీందర్, ఎంపీటీసీ మానస పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

డిచ్‌పల్లి: మండలంలోని రాంపూర్, మిట్టాపల్లి గ్రామాలకు చెందిన బాధిత కుటుంబాలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఎమ్మెల్సీ గంగాధర్‌గౌడ్ అందజేశారు. సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ సుజాతరవి, ఉప సర్పంచ్ రమేష్, బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి గంగాదర్, ప్రమోద్, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,400	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,985		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	25	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	15	30
బీర్నిసుకాయ	25	40	ఆలుగడ్డ	20	35
కాకరకాయ	20	40	గోబిగడ్డ	10	20
వంకాయ	15	30	గోబిపువ్వు	20	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	30	50	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	20	40	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్-1– వారసుడు –10.15,1.25, 7.30 10.40
కళ్యాణం...కమనీయం –4.40
స్క్రీన్-2–వీరసింహారెడ్డి – 10.25,1.25,4.30 7.40 –కళ్యాణం..కమనీయం –10.50
స్క్రీన్-3–వాల్తేరు వీరయ్య –10.30,1.30 4.30,7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1–వాల్తేరు వీరయ్య –9.30,12.50,4.10 7.30,10.50
స్క్రీన్-2–వారసుడు–9.30,3.30,7.00,10.30
కళ్యాణం...కమనీయం –1.00
స్క్రీన్-3–వీరసింహారెడ్డి –9.00,4.00, 7.30 11.00 –వారసుడు –12.30
స్క్రీన్-4– వాల్తేరు వీరయ్య –10.20
వీరసింహారెడ్డి –1.40
తెగింపు –5.10 10.50
కళ్యాణం...కమనీయం...–8.20

దేవి – వీరసింహారెడి
నటరాజ్ – ధమాకా
లలితామహల్ – వాల్తేరు వీరయ్య
శ్రీదేవి – ధమాకా
విజయ్ – వారసుడు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం. మధుసూధన్ (ACO) : 9951027699
నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంబాబ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776 & బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ వి. మల్లికార్జున (ACM) : 70955 23222
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899